ప్రజాశక్తి

శుక్రవారం 9 డిసెంబర్ 2022

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పెరగనున్న పారిశుధ్య కార్మికులు

◆ ఆప్కాస్‌లో 482 పోస్టుల భర్తీకి చర్యలు ◆ దరఖాస్తుల స్వీకరణకు నేడే తుది గడువు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగర పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా జివిఎంసి అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ప్రజారోగ్య విభాగంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న సిబ్బందిలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు పూనుకుంది. ఇప్పటికే విశాఖలో కమాండ్ కంట్రోల్ సిస్టం, సిసి కెమెరాల నిఘా నీడలో పారిశుధ్య పనులను అన్ని జోన్లలోనూ పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు వైర్‌లెస్ సెట్లను జివిఎంసి ప్రజారోగ్య విభాగం ఉన్నతాధికారులు ఇచ్చి పారిశుధ్యాన్ని వార్డుల వారీగా మోనటరింగ్ చేస్తున్నారు. తాజాగా 482 పోస్టులను ఆప్కాస్‌లో భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ ప్రక్రియ దాదాపు పూర్తయింది. దరఖాస్తులు సమర్పించడానికి శుక్రవారమే తుది గడువు. దీంతో పారిశుధ్య కార్మికులుగా గతంలో పనిచేసి మృతిచెందిన, కరోనాతో మరణించిన, 60 ఏళ్లు పైబడి పనిచేయలేని స్థితి, ఇతర అనారోగ్య కారణాలతో విధులు కొనసాగించలేని కుటుంబాలకు చెందిన వారంతా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగియనుంది. తర్వాత కమిటీ ద్వారా ఇంటర్వ్యూ, ఎంపిక ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ పోస్టులకు సుమారు రూ.15 వేలు జీతంగా నిర్ణయించి, శారీరక దారుఢ్యం, 18-42 సంవత్సరాల వయస్సుగల వారు అర్హులుగా నోటిఫికేషన్‌లో ఇచ్చారు.

పబ్లిక్ హెల్త్‌లో లేబర్ ఫోర్స్ లెక్కలివీ..

జివిఎంసి పరిధిలో శాంక్షన్డ్ పోస్టులు పబ్లిక్ హెల్త్‌లో 5410 ఉన్నాయి. వీటిలో 4575 అవుట్‌సోర్సింగ్‌లో ఉన్నాయి. 850 పోస్టుల్లో రెగ్యులర్ వర్కర్లు పనిచేస్తున్నారు. తాజాగా 482 అవుట్ సోర్సింగ్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. అసలు సమస్య ఎక్కడంటే.. జివిఎంసిలో 20 సంవత్సరాలకుపైగా ప్రజారోగ్య విభాగంలో పని చేస్తున్న కార్మికుల్లో 60 సంవత్సరాలు పైబడిన వారు, అనారోగ్యంతో రానివారు, చనిపోయిన కుటుంబాలకు చెందినవారికి 2007 నుంచి ఈ కేటగిరీలో వారసులకు ఉద్యోగాలు వస్తున్నాయి. ఈ ప్రాతిపదికనే 2020 ఏప్రిల్‌లో 140 మందికి, ఆగస్టులో 160 మందికి ఉద్యోగాలు లభించాయి. వీరిని ఇంకా ఆప్కాస్‌లో చేర్చలేదు. జీతాలు కూడా చెల్లించకపోవడం జివిఎంసిలో భారీ వైఫల్యంగా కొనసాగుతోంది. తాజాగా 482 మంది పారిశుధ్య కార్మికుల కోసం జరుగుతున్న భర్తీలో కూడా కోవిడ్ కారణంగా మృతిచెందిన వారే 90 శాతానికి పైగా ఉన్నారు. వీరి కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పోరాడుతూ వస్తోంది. తాజాగా ఈ పోస్టుల భర్తీ జరగడం మంచి పరిణామమే. అదనంగా మిగతా 2లో..

కొండ గుడి మేరీ మాత ఊరేగింపు ఉత్సవంలో పాల్గొన్న వేలాది మంది భక్తులు

భక్త జనసందోహం

కొండ గుడి, కనక మహాలక్ష్మి ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వన్ టౌన్ ప్రాంతం విశాఖ పురి మేరీ మాత భక్తులతోనూ, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి భక్తులతోను పోటెత్తింది. బస్సులలోనూ, ఇతర వాహనాల్లోనూ, ప్రత్యామ్నాయ మార్గాలలోను వేలాది మంది భక్తులు గురువారం వన్‌టౌన్ ప్రాంతానికి తరలివచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వందల సంఖ్యలో పోలీసులు మోహరించి ట్రాఫిక్ నియంత్రణకు తీవ్రస్థాయిలో శ్రమించారు.

విశాఖ పురి మేరీ మాత (కొండ గుడి) పండగ కావడంతో విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాలలోని పలు ప్రాంతాల నుంచి క్రైస్తవ భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. అదేవిధంగా మరొక పక్క శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మూడో గురువారం మార్గశిర మాసోత్సవాలు కావడంతో ఉత్తరాంధ్రలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి భక్తులు వేల సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో భక్తులతో టౌన్ కొత్త రోడ్డు, బురుజుపేట,మిగతా 2లో..

వికలాంగురాలు సజీవ దహనం

▶ వార్త మెయిన్‌లో..

రైలు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థిని మృతి

▶ వార్త మెయిన్‌లో..

నేవీ నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

▶ వార్త 5లో..

స్టీల్‌ప్లాంట్‌లోని బ్లాస్ట్ ఫర్నేస్ విభాగం

స్టీల్‌ప్లాంట్ సరికొత్త రికార్డు

బ్లాస్ట్ ఫర్నేస్‌ల్లో 15700 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి

వార్త మెయిన్‌లో..

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- కార్మికుల సమస్యలపై పోరాటాలు ఉధృతం
- సంఘం 12వ జిల్లా మహాసభలో కార్యాచరణ
- సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకరరావు, కోటేశ్వరరావు

మాట్లాడుతున్న కోటేశ్వరరావు, శంకరరావు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలన్న ప్రయత్నాలను వెనక్కు తీసుకొని, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం వారందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. గురువారం దొడ్డి రామునాయుడు కార్మిక, కర్షక భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫార్మా, సెజ్, ఇతర పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలపై ఈ నెల 18, 19 తేదీల్లో పరవాడలో జరగనున్న సిఐటియు జిల్లా 12వ మహాసభల్లో చర్చించి, పోరాట కార్యాచరణను రూపొందిస్తామన్నారు. మహాసభ సందర్భంగా 18న పరవాడలో జరిగే భారీ బహిరంగసభ, ప్రదర్శనకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్.నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి కె.స్వరూపారాణి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉపాధి కల్పించాలన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాల నియంత్రణకు యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోకపోవడంతో కార్మికులు చనిపోతున్నారని మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

పెరగనున్న పారిశుధ్య కార్మికులు

అనేక మంది పారిశుధ్య కార్మికులు తడి-పొడి చెత్త (క్లాప్ వెహికల్స్)లో పనిచేయడానికి అవసరమవుతారని, తక్షణమే భర్తీచేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పోస్టుల భర్తీలో అవినీతి, అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని, అధికారులు వాటిని నియంత్రించాలని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పెతకంశెట్టి వెంకటరెడ్డి తాజాగా పబ్లిక్ హెల్త్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. దరఖాస్తుల తర్వాత చేపట్టే భర్తీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కోరుతున్నారు.

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

తెలిపారు. కార్మికులకు పరిశ్రమల్లో ఉద్యోగ భద్రత, ప్రాణ రక్షణ లేదన్నారు. సెజ్, ఫార్మా సిటీ, ఇతర పరిశ్రమల్లో కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు అమలుచేయాలన్నారు. కెజిబివి ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయాలన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్‌లకు వేతనాలు ప్రతి నెలా విధిగా చెల్లించాలన్నారు. అసంఘటితరంగ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు పరిహారం, 60 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ చెల్లించాలన్నారు. ఫార్మా, సెజ్, ఇతర పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు, అసంఘటింత రంగ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

భక్తులతో కిటకిటలాడుతున్న వన్ టౌన్ ప్రాంతం

భక్త జనసందోహం

పూర్ణా మార్కెట్ మెయిన్ రోడ్డు, రీడింగ్ రూం, కురుపాం మార్కెట్, పాత పోస్టాఫీసు, ఫెర్రీ రోడ్డు ప్రాంతాలు కిటకిటలాడాయి. దీన్ని ముందుగానే గుర్తించిన చిల్లర వ్యాపారాలు రకరకాల స్టాల్స్‌ను దాదాపు అన్ని మార్గాలలో ఏర్పాటు చేశారు. దీంతో ఏ రోడ్డు చూసినా కొనుగోలుదారులతో కిటకిటలాడింది. అటు కొండ గుడి నిర్వాహకులు, ఇటు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా పలు చర్యలు తీసుకున్నారు. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు భక్తుల సౌకర్యార్థం మంచి నీళ్లు, ప్రసాదాలు, అన్న ప్రసాదం ఏర్పాట్లు చేశాయి. పోలీసుల పనితీరును అందరూ మెచ్చుకున్నారు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకూ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభ పోస్టర్‌ను గురువారం విశాఖలోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.కుసుమ, విశాఖ జిల్లా అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, సహాయ కార్యదర్శి జి.అజయ్ పాల్గొన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగం నిర్వీర్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. సంఘం జాతీయ మహాసభల్లో విద్యా రంగ సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

'ఉక్కు'పై సుప్రీంలో సవాలు చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేయాలని గృహ కార్మికుల సంఘం (సిఎఫ్‌టియుఐ) రాష్ట్ర కార్యదర్శి జి.బాలభాను డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 616వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో గృహ కార్మికులు కూర్చున్నారు.

వారినుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఐదు దశాబ్దాల క్రితం ప్రభుత్వ రంగంలో ఏర్పాటైన స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన 26 వేల ఎకరాల భూమిని సేకరించి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కూడా స్టేట్ హోల్డర్‌గా ఉంటుందన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయటం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమన్నారు. ఈ నేపథ్యంలో స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కూడా ఎంతో ఉందన్నారు.

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షల్లో కూర్చున్న గృహ కార్మికులు

ప్రభుత్వ రంగంలో ఈ కర్మాగారం ఉన్నందున ఎస్‌సి, ఎస్‌టి, బిసి వంటి అణగారిన తరగతుల వారికి ఉపాధి లభించిందన్నారు. ప్రైవేటీకరణ జరిగితే ఇటువంటి వారందరికీ ఉపాధి లేకుండా పోతుందన్నారు. దీక్షల్లో పాల్గొన్న వారిలో పి.వెంకటలక్ష్మి, కె.ఎలమాజీ, లండా ఎర్రమ్మ, ఇ.లక్ష్మి, వై.సత్యవతి, ఎ.అంకమ్మ, కె.దేవి, దానమ్మ పాల్గొన్నారు.

ఎపిపిఎస్‌సి డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జిల్లాలో ఈ నెల 9 నుంచి 14వ తేదీ వరకూ నిర్వహించనున్న ఎపిపిఎస్‌సి డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ పరీక్షకు 7535 మంది ఉద్యోగులు హాజరుకానున్నట్లు తెలిపారు. వీరి కోసం 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రోజుకు రెండు పూటలా పరీక్ష ఉంటుందని వివరించారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ఎపిపిఎస్‌సి గైడ్‌లైన్సులో పేర్కొన్న పుస్తకాలు తప్ప మిగతా పుస్తకాలను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు స్క్రాయిబ్ వినియోగించినట్లయితే అదనపు సమయం కేటాయిస్తున్నట్లు తెలిపారు . అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఆదేశించారు. పరీక్ష సమయానికి అరగంట ముందు కేంద్రాలకు అభ్యర్థులు హాజరుకావాలన్నారు. పరీక్ష నిర్వహించే రోజుల్లో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయమూ లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి చేరుకునేలా అభ్యర్థుల అవసరాలను బట్టి బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్‌ను ఎపిపిఎస్‌సికి చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్‌లకు ఆయన సూచించారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. అదే విధంగా యుపిఎస్‌సి నిర్వహించబోతున్న కంబైన్డ్ రిక్రూట్మెంట్ పోటీ పరీక్ష 11వ తేదీన జరుగుతుందని, జిల్లాలో 397 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎపిపిఎస్‌సి సెక్షన్ అధికారి ఎం.బాలరాజు, ఎగ్జామ్ సెల్ సూపరింటెండెంట్ మధుబాల, ఎపిపిఎస్‌సి అధికారులు, జివిఎంసి, పోలీస్, మెడికల్, ఇపిడిసిఎల్, ఆర్టీసీ, వివిధ కాలేజీల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రమోహన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జివిఎంసి జోన్ 4లో వార్డు సచివాలయం శానిటేషన్ సెక్రటరీగా పనిచేస్తున్న బాకూరి చంద్రమోహన్ పని ఒత్తిడిలో గుండెపోటుతో మరణించారని, ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్‌జిఒ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కె.ఈశ్వరరావు డిమాండ్ చేశారు. జిల్లా ఎన్‌జిఒ సంఘం కార్యాలయంలో గురువారం చంద్రమోహన్ సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ అనారోగ్య కారణంతో పాటు చెత్త పన్నుల వసూలు కోసం సంబంధిత అధికారులు అదే పనిగా ఒత్తిడి చేయడంతో చంద్ర మోహన్ గుండెపోటుతో మరణించారని చెప్పారు. ఆయన కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగిగా చంద్రమోహన్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలను త్వరగా అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ సంఘం నాయకులు నారాయణరావు, సుబ్రహ్మణ్యం, సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు టివి.కుమార్ యాదవ్, పిజె.గణేష్ కుమార్, బివి.అశోక్ కుమార్ యాదవ్, శ్యామలరావు, హరీష్‌రావు పాల్గొన్నారు.

మ్యుటేషన్ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష (రీ సర్వే)లో భాగంగా మ్యుటేషన్ల పనులను వేగవంతం చేయాలని సిసిఎల్ఎ కమిషనర్ సాయి ప్రసాద్ ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష (రీ సర్వే) ప్రగతిపై గురువారం ఆయన విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. కాన్ఫరెన్స్‌లో విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, డిఆర్ఒ శ్రీనివాసమూర్తి, సర్వే విభాగం సహాయ సంచాలకులు ఆర్.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం స్నేహితునితో సమానం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పుస్తకం మంచి స్నేహితుడని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. విశాలాంధ్ర పుస్తక మహోత్సవాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపు సాధ్యపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, బుక్‌హౌస్ మేనేజర్ పి.ఎ.రాజు పాల్గొన్నారు.

పాదయాత్రను అడ్డుకోవడం తగదు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం తాము పాదయాత్ర చేపడితే పాలకుల్లో గుబులెందుకు పుడుతుందో అర్థం కావడలేదని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు ఒక ప్రకటనలో గురువారం ప్రశ్నించారు. విశాఖలోని ఉక్కు కర్మాగారాన్ని అమ్మేస్తున్నా, నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న జగన్ ప్రభుత్వం కడప ఉక్కుపైనా అదే రీతిలో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. బాధ్యతాయుతంగా కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం సిపిఐ తలపెట్టిన పాదయాత్రకు పోలీసులు అనుమతి నిరాకరించి, అడ్డుకోవడాన్ని తప్పుబట్టారు.

మహారాజశ్రీ నర్సీపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఓ.యస్: 184/2014

Between :
బైలపూడి గంగరాజు ...వాది
And :
బోకం మహాలక్ష్మమ్మ వగైరాయి ...ప్రతివాదులు
To
D.6. మండపురెడ్డి నాగేశ్వర్రావు, (తండ్రి) నారాయణ, ఆటో డ్రైవరు, అయ్యన్నపాలెం, నర్సీపట్నం.

నోటీసు

పై నంబరు దావా మీకు సమన్లు నిమిత్తం తే.20-12-2022ది కి పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. సదరు : తే.20-12-2022 దీన ఉదయం 10.30ని.లకు పై కోర్టులో హాజరై మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచు కొనవలెను. లేనిచో నిన్ను పిలిచి ఎక్స్-పార్టీ చేసి, నీ పరోక్షమందు తీర్మానించబడును.

పొక్కునూరి నరసింహం
అడ్వకేట్
పాత మున్సిపల్ ఆఫీసు
నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా
సెల్ : 9440857567

నర్సీపట్నం
తేదీ : 7-12-2022

ముగింపు దశకు ఖరీఫ్

- ముమ్మరంగా వరికోతలు ... అమ్మకానికి సిద్ధమైన ధాన్యం
- ప్రభుత్వపరంగా తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ముక్కుబడిగా క్వింటాళ్లకు రూ.100 మద్దతు ధర పెంపు

తగరపువలస పిఎసిఎస్

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎటూ ఖరీఫ్ ముగిసి, రబీ సీజన్లో అడుగు పెట్టి సుమారు మూడు నెలలు దాటిన క్రమంలో ఖరీఫ్లో సాగయిన వరి పంట సంక్రాంతికి ఇంటికి చేరనుంది. ఆరుగాలం శ్రమించి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పండించిన వరి పంటకు మద్దతు ధర కోసం ఏటా రైతాంగం ఎదురు చూస్తుంటుంది. అయితే ప్రభుత్వం సన్న ధాన్యం క్వింటాలు(వంద కిలోలు) రూ 2060కు గాను, ముతక ధాన్యం క్వింటాలు (వంద కిలోలు) రూ 2040 లు గాను ప్రకటించింది. అంటే గతేడాది కంటే ఈ ఏడాది సన్న ధాన్యం, ముతక ధాన్యం కొనుగోలు కు మద్దతు ధర కేవలం రూ 100 లే పెంచింది ప్రభుత్వం. గతేడాది సన్న ధాన్యం మద్దతు ధర రూ 1960లు, ముతక ధాన్యం మద్దతు ధర రూ 1940లు.

సాధారణం కంటే ఎక్కువగానే సాగు

ఈ ఏడాది ముగిసిన ఖరీఫ్ సీజన్లో వరి పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందనే చెప్పాలి. భీమిలి మండలంలో వరి పంట సాధారణ విస్తీర్ణం 1337 ఎకరాలకు గాను, 1260 ఎకరాల్లో సాగవ్వగా, ఆనందపురం మండలంలో 1585 ఎకరాలకు గాను 1645 ఎకరాల్లో సాగైంది. ఇక పద్మనాభం మండలంలో 5,787 ఎకరాలకు గాను, 6,117 ఎకరాల్లో సాగైంది.

9 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

స్థానిక వ్యవసాయ డివిజన్ పరిధిలో 9 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. భీమిలి మండలంలో మజ్జివలస, తగరపువలస, ఆనందపురం మండలంలో వేములవలస, ఆనందపురం, పద్మనాభం మండలంలో పద్మనాభం, బాందేవుపురం, రెడ్డిపల్లి, పాండ్రంగి, గంధవరంలోని ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఆశాజనకంగా వరి దిగుబడి

ఈ ఏడాది వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది. ఎకరాకు సుమారు 28 నుంచి 30 బస్తాలు మేర దిగుబడి పెరగనుంది. క్రాప్ బుకింగ్ (పంట నమోదు) చేసుకున్న రైతులకు మాత్రమే మద్దతు ధర కల్పించాలన్నది ప్రభుత్వ మార్గదర్శ కాలు స్పష్టం చేస్తున్నాయి.

బొడ్డేపల్లి విజయప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్, వ్యవసాయ శాఖ, భీమిలి

పోలీసు అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కంచరపాలెం: ఎపిలో 411 ఎస్ఐ, 6100 కానిస్టేబుల్ పోలీసు ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని 14 వార్డుల్లో పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ వెల్లడించారు. ఆడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయశ్రీ స్టడీ సర్కిల్, విమ్స్ స్టడీ సర్కిల్ సహకారంతో షీలా నగర్లోని విశాఖ డెయిరి ట్రస్ట్ ఆవరణలో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. ఉచిత శిక్షణార్థుల ఎంపికకు ఈనెల11న ఆదివారం ఉదయం 9:30 గంటలకు షీలానగర్ విశాఖ డెయిరి ట్రస్ట్ స్కూల్ ఆవరణలో అర్హత పరీక్ష నిర్వహించి, ఎంపికైన వారికి ఉచిత శిక్షణనిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వార్డులవారీగా సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు వెల్లడించారు. 58 వ వార్డు (8341161183), 59వ వార్డు (9347736869), 60వ వార్డు (9133859335), 61వ వార్డు(9000444075), 62వ వార్డు (9000639597), 63వ వార్డు (7981650388), 40వ వార్డు (9515269854), 52వ వార్డు (7674042594), 56వ వార్డు (8074319803), 57వ వార్డు (8328507227), 89వ వార్డు (9963553953), 90వ వార్డు (7013806493), 91వ వార్డు (8341161184), 92వ వార్డు (7989341856) .

ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి - ఆరిలోవ : నవ్యా గ్రీన్ హిల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చినగదిలి, బిఆర్టిఎస్ రోడ్డు, హెల్త్‌సిటీ ఎదురుగా నవ్యా గ్రీన్ హిల్స్ హాస్పిటల్లో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రేడియేషన్ ఆంకాలజీ, క్లినికల్ ఆంకాలజీ డాక్టర్ ఎం.నవ్య తెలిపారు. మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల ద్వారా ముందుగానే క్యాన్సర్‌ను గుర్తించవచ్చన్నారు. దీనితో చికిత్స సులభతరం అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ 9014986532, 7013596885 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

13వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - ఆరిలోవ :13వ వార్డు టిడిపి అధ్యక్షులు పొత్రకండ ధర్మారావు ఆధ్వర్యంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే నినాదంతో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి చెప్పారు. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు తెలుగు యువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి, పట్టా నూకరాజు, సోనాపురం సుధాకర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలో బోయపాలెం, గంభీరం, ఎపిఐఐసి ప్రాంతాలకు ఈ నెల 9న శుక్రవారం ఉదయం 9గంటల నుంచిమధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ బి సురేష్ కుమార్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విద్యుత్ లైన్‌లో మరమ్మతులు, ఇతర నిర్వహణ పనుల దృష్ట్యా ఆయా గ్రామాల పరిధిలో పారిశ్రామిక , గృహ, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు

ముగిసిన కళా ఉత్సవ్

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో కళా ఉత్సవ్-2022 పేరిట జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మోనో యాక్షన్, శాస్త్రీయ సంగీతం, జానపద గీతాలాపన, జానపద నృత్యం, సంప్రదాయ వాయిద్యాలు, తదితర పలు అంశాలపై వివిధ రకాల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను డైట్ ప్రిన్సిపల్ యు.మాణిక్యంనాయుడు, అధ్యాపకులు నాగేశ్వరరావు, షేక్ అల్లావుద్దీన్, త్రినాధరావు, మాధవి, హరిణి, గొట్టేటి రవి అందజేశారు. రెండురోజుల పాటు ఈ ఉత్సవాలు వేడుకగా జరిగాయి.

సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులు ఇష్టపడే మెనూ అమలు చేయాలి

ప్రజాశక్తి-పద్మనాభం : ప్రభుత్వపాఠశాలల్లోని విద్యార్థులు ఇష్టపడి తినే పదార్థాలతో మెనూ అమలు చేయాలని, ప్రస్తుతం సవరించిన మెనూ ప్రకారం పెట్టిన భోజన పదార్థాలను విద్యార్థులు అయిష్టంగా తింటున్నారని మధ్యాహ్న భోజన కార్మికుల అసోసియేషన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శు అప్పలనర్సమ్మ, కె.రమణమ్మ డిమాండ్ చేశారు. గురువారం పద్మనాభం మండల కాంప్లెక్స్‌లో మధ్యాహ్న భోజన కార్మికు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం అమలులో ఉన్న మెనూ మార్చడంతోపాటు మెనూ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. సాంబార్ బాత్, ఆకుకూర అన్నం, సోమవారం పులావ్ తినేందుకు పిల్లలు ఇష్టపడడం లేదని, గతంలో వలె సాంబారు, గుడ్డుపులుసు, కాయగూరలు, బఠాణీకూర.వంటి కూరలతో పెడితే విద్యార్థులు సంతృప్తిగా భోజనం చేస్తారన్నారు. పాఠశాలల విలీనం పేరుతో మధ్యాహ్నభోజన నిర్వాహకులను తొలగించడం దుర్మార్గమన్నారు. సమస్య పరిష్కారానికి భోజన నిర్వాహకులంతా సంఘటితంగా పోరాటానికి సన్నద్ధం కావాలని నిర్ణయించారు.

సెలవుల అమలులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

ప్రజాశక్తి- సిరిపురం : అన్ని ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కాలేజీలు ప్రతి నెలా రెండో శనివారం, అన్ని ఆదివారాలోల విధిగా సెలవు పాటించాల్సిందేనని ఎపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం స్పష్టం చేశారు. గురువారం విశాఖ నగరం పిఠాపురం కాలనీలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఆర్ఐఒ .ఆర్.సత్యనారాయణతో కలిసి నిర్వహించిన సమావేశంలో సీతారాం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సెలవులు అమలులో ఏవైనా కాలేజీ యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తే వాటి గుర్తింపు రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీల నిర్వహణకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఆర్ఐఒ ఆర్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి రెండోశనివారం, అన్ని ఆదివారాలు సెలవులు పాటించేలా ఇప్పటికే అన్ని జూనియర్ కాలేజీల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశామన్నారు. ఎవరైనా ఉల్లంఘిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే ఆయా కళాశాలల అనుమతులు రద్దు చేస్తామన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి- తగరపువలస : జివిఎంసి రెండో వార్డు ఆదర్శనగర్‌లో ఇటీవల చేపట్టిన పలు అభివృద్ధి పనులను వైసిపి వార్డు ఇన్‌ఛార్జి ఎన్.కరుణాకరరెడ్డి, కార్యదర్శి సిహెచ్.వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వంశీరెడ్డి, సత్యనారాయణ స్వామి గురువారం పరిశీలించారు. కరుణాకరరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో ఆదర్శనగర్‌లో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

బిసిలను మభ్యపెట్టేందుకే గర్జన సభ

ప్రజాశక్తి- సీతమ్మధార : రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వైసిపి ప్రభుత్వం ఓట్ల కోసం బిసిలను దగా చేస్తోందని బిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్, జనసేన పిఎసి సభ్యులు కోన తాతారావు మండిపడ్డారు. గురువారం పౌర గ్రంథాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, విజయవాడలో నిర్వహించింది వైసిపి బిసిల గర్జన సభ కాదని, బిసిలకు ద్రోహం చేసే సభని ఆరోపించారు.

పశు వైద్యశిబిరాలు

ప్రజాశక్తి- తగరపువలస : మండలంలోని చిప్పాడ, నమ్మివానిపాలెం గ్రామాల్లో గురువారం ఉచిత పశువైద్యశిబిరాలను నిర్వహించారు. దివీస్ సహకారంతో తాళ్లవలస పశువైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాల్లో 936 మూగజీవాలకు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్లకు తాళ్లవలస, దాకమర్రి పశు వైద్యాధికారులు ఇ.దినేష్‌కుమార్, ఆర్.శ్రీనివాస్ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ అధికారి నాగరాజు, సిబ్బంది నరసింహరావు, బాలకృష్ణ, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -యస్.రాయవరం:మండలంలోని వాకాపాడు పంచాయతీ కాపుల వాతాడ గ్రామానికి చెందిన దొడ్డి తాతారావు (39) కడుపునొప్పి తాళలేక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు మృతుని భార్య భవాని గురువారం తెలిపింది. తన భర్త కల్లుగీత కార్మికుడని కల్లుగీత లేని సమయంలో అడ్డురోడ్డులోగల వెల్డింగ్ షాపులో పని చేసేవాడని, గత కొన్ని నెలలుగా తరచూ కడుపునొప్పి వచ్చేదని దానికి చికిత్స తీసుకుంటున్నా తగ్గడం లేదని తెలిపింది. ఈ పరిస్థితుల్లో కడుపునొప్పి తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి అప్పారావు, భార్య భవాని తెలిపారు. రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

ఏకలవ్య కాలనీలో అర్ధరాత్రి ఘర్షణ

రాళ్లు విసురుకోవడంతో ఇరుగ్రూపులకు గాయాలు

ప్రజాశక్తి- కంచరపాలెం: జీవీఎంసీ 51వ వార్డులోని ఏకలవ్య కాలనీలో పేకాట విషయంలో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవ కొట్లాటకు దారితీసింది. ఈ సంఘటనలో ఇరువురు రాళ్లు విసురు కోవడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. గురువారం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఏకలవ్య కాలనీకి చెందిన పెంద్ర రమణ, రంజిత్ కలిసి బుధవారం రాత్రి పేకాట ఆడారు. ఆటలో ఇద్దరి మధ్య గొడవ జరగడంతో రమణకు సంబంధించిన వ్యక్తులు రంజిత్‌ను కొట్టారు. దీంతో రంజిత్ తాటిచెట్లపాలెం ప్రాంతంలోని తన మనుషులను అక్కడకు తీసుకువచ్చాడు. దీంతో ఇరు వర్గాలు ఒకరికొకరు రాళ్లు విసురుకుంటూ కొట్టుకున్నారు. దీంతో పోలీసులకు సమాచారం అందడంతో వెస్ట్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, ఎయిర్‌పోర్టు సీఐ బీఎమ్ ప్రసాదరావు, ఎఆర్ బందోబస్తుతో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. మరల ఎటువంటి గొడవలు, కొట్లాట జరగకుండా పోలీస్ పికెట్ ను ఏర్పాటు చేశారు. సంఘటనలో గాయాలైన వారు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. గొడవపై ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- మధురవాడ: జాతీయ రహదారిపై ఎండాడ కూడలి వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం త్రుటిలో తప్పింది. స్థానికులు, ప్రత్యక్షసాక్షుల కథనం మేరకు మధురవాడ నుంచి నగరం వైపు అతివేగంగా వస్తున్న కారు ఎండాడ కూడలి వచ్చేసరికి ఎదురుగా ఉన్న కారును తప్పించబోయి, డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పాటు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు

వృద్ధురాలిని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిస్తున్న కానిస్టేబుల్

ప్రజాశక్తి -కంచరపాలెం: తప్పిపోయిన వృద్ధురాలిని ఆదరించి వాళ్ళ కుటుంబ సభ్యులకు కంచరపాలెం పోలీసులు అప్పగించి మానవత్వం చాటుకున్నారు. స్థానిక పట్టాభిరెడ్డి గార్డెన్స్ వద్ద ఓ వృద్ధురాలు గురువారం ఉదయం పడిపోయి ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. కానిస్టేబుల్ ఉమా రామరాజు తన సొంత ఖర్చులతో ఆమెకు సకల మర్యాదలు చేసి, ఆధార్ కార్డు సహాయంతో ఆమె కుటుంబ సభ్యులను గుర్తించారు. ఈ నేపథ్యంలో గోపాలపట్నం పరిధిలోని ఆర్ వెంకటాపురంలో నివాసముంటున్న కుటుంబ సభ్యుల వద్దకు వృద్ధురాలిని తీసుకువెళ్లి అప్పగించారు. విధి నిర్వహణలో కారిన్యమే కాదు, మానవత్వం కూడా ఉందని కానిస్టేబుల్ రామరాజు నిరూపించారు. ఈ సందర్భంగా వృద్ధురాలి కుటుంబ సభ్యులు, స్టేషన్ సిబ్బంది రామరాజును అభినందించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ రామకృష్ణ

ప్రజాశక్తి -గాజువాక : పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యమని గాజువాక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ అన్నారు. గురువారం సుందరయ్య కాలనీ రవీంద్ర ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో 40 మంది విద్యార్థులకు మైక్రో ఫైలేరియా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫైలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని కోరారు.పరిశు భ్రతతోనే దోమల నివారణ సాధ్యమని, తద్వారా ఎన్నో రకాల వ్యాధులు దరిచేరకుండా చూడొచ్చన్నారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఎస్‌వికె.పరశురాం, ఎఎంఎ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

మాట్లాడుతున్న డాక్టర్ ఫరీదా సుల్తానా

ప్రజాశక్తి– తగరపువలస: అవంతి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చిప్పాడ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో పోషకాహార అవగాహన కల్పించారు. పినాకిల్ ఆసుపత్రి న్యూట్రీషియన్ డాక్టర్ ఫరిదాసుల్తానా పాల్గొని, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై వివరించారు. అవంతి డైరెక్టర్ ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రతి వయస్సులో పోషకాహారం చాలా ముఖ్యమని, . పిల్లల కోసం పోషకాహారం ఆరోగ్యకరమైన ఆహారపువాట్లకు, పౌల్ట్రీ, బీన్స్, సీఫుడ్ వంటి ఆహార పదార్థాలను కలిగి ఉండే పోషకాహార జ్ఞానానికి పునాది వేస్తాయన్నారు. పోషకాహార గింజలు, విత్తనాలు పిల్లలకు ప్రోటీన్లను అందిస్తాయన్నారు. హైస్కూల్ హెచ్ఎం రేఖా అప్పారావు, కాలేజీ సిబ్బంది షరీఫ్, సంతోష్, పిఇటి రమేష్ పాల్గొన్నారు.

10న టెన్త్ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో ఈ ఏడాది పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై ఈ నెల 10న ఎయు, కట్టమంచి రామలింగారెడ్డి కన్వకేషన్ మందిరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అపుస్మా రాష్ట్ర కోశాధికారి, విశాఖ జిల్లా అధ్యక్షులు ఎంవి.రావు, డాక్టర్ శ్రీనివాసరావు, కార్యదర్శి ఎంవివి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహించే అవగాహన కార్యక్రమంలో వివిధ సబ్జెక్టుల నిపుణులు విద్యార్థుల సందేహాలను నివృతి చేస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిమ్, ఏరోబిక్ సెంటర్ ప్రారంభం

జిమ్, ఏరోబిక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సూరారెడ్డి

ప్రజాశక్తి– సీతమ్మధార : సీతమ్మదార వద్ద లెట్స్ గో జిమ్ అండ్ ఏరోబిక్స్‌ను కెవిఆర్ ఎస్టేట్స్ గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో, అందరికి అందుబాటులో ఉండేలా సీతమ్మధారలో జిమ్,ఏరోబిక్స్ ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. మహిళలు, పురుషులకు అందుబాటులో దీన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని,అందరి మన్ననలతోఈ జిమ్, ఏరోబిక్స్ సెంటర్ ఎంతగానో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో అక్రమాలు

సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన, తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి- పెందుర్తి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక్లకు సంబంధించి ఓటర్ల నమోదు సక్రమంగా జరగలేదని ఆరోపిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జోన్ కార్యదర్శి రమణి మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు సంబంధించి ఇంకా 300 వరకు దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, సమయం సమీపిస్తున్నా, వాటిపై ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు ఇచ్చిన దరఖాస్తులకు అర్హత లేకపోయినా నమోదు చేశారన్నారు.

ఓటర్ల జాబితాలోనే అధికార పార్టీకి ప్రతికూలురుగా ఉన్న ఓటర్లకు చెక్ పెట్టడం ద్వారా గెలవాలనుకునే చర్యలకు అధికారులు సహకరించడం సరికాదన్నారు.

తహశీల్దార్‌కు విన్నవిస్తున్న సిపిఎం నేతలు

దీనిపై తగు చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆధారాలతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బిటి.మూర్తి, అప్పారావు, లక్ష్మణరావు, శంకర్ రావు, సింహాచలం, ఐద్వా జోన్ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు

ఘనంగా కెకె.రాజు జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార: ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె.రాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లోని వైసిపి ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో వైసిపి శ్రేణులు, అభిమానుల సమక్షంలో కెకె.రాజు కేక్ కట్ చేసి పలువురికి పంచారు. అనంతరం నిర్వహించిన రక్తదానశిబిరంలో అధిక సంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేవారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, సీఎం జగన్ ఆకాంక్షలకు అనుగుణంగా ఉత్తర నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు శ్రమిస్తున్న కెకె.రాజుకు ముఖ్యమంత్రి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో ఉత్తర ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు అల్లు శంకరరావు, కంపా హనోక్, కాయల సూరారెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పలు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వైసిపి శ్రేణులు, మహిళలు తరలివచ్చి రాజుకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా రాజు ధన్యవాదాలు తెలిపారు.

అన్నసమారాధన

ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని రామలింగేశ్వర దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ బొడ్డేటి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానాన్ని కేకే రాజు ప్రారంభించారు కార్యక్రమంలో తోటపల్లి శ్రీనివాసరావు, ప్రగడ జగన్నాధరావు, బాబు, విజయ్, రాము రవణాజీ పాల్గొన్నారు

ఉన్నత భారత్ అభియాన్ బృందం సందర్శన

ప్రజాశక్తి -ఆనందపురం: ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉన్నత భారత్ అభియాన్ రీజినల్ కార్యాలయం సిబ్బంది గొట్టిపల్లి గ్రామాన్ని సందర్శించారు. మండలంలోనిబాకు, గొట్టి, గోరింట, గంగసాని అగ్రహారం, భీమన్నదరపాలెం ఐదు గ్రామాలను దత్తత తీసుకుని, ఎయు పార్టిసిపెంట్ ఇనిస్టిట్యూట్ బృందం ఆయా గ్రామాల్లో గ్రామీణ సర్వే నిర్వహించి, సమస్యలపై ఉన్నత భారత్ అభియాన్‌కు పంపనున్నట్లు వెల్లడించారు.

గొట్టిపల్లిలో ఇంటింటా సర్వేలోతాగునీరు, డ్రైనేజీ సమస్యలపై స్థానికులు సర్వే బృందానికి విన్నవించారని పంచాయతీ కార్యదర్శి సురేష్ తెలిపారు. గొట్టిపల్లి సందర్శనలో యూబిఎ సమన్వయకర్తలు డాక్టర్ సోనీ హవీలా, పావని కళాశాల లైబ్రేరియన్ యర్రాజి రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

గొట్టిపల్లిలో సమస్యలు తెలుసుకుంటున్న యుబిఎ ప్రతినిధులు

పెన్షనర్ల ధర్నా విజయవంతం

ప్రజాశక్తి -కంచరపాలెం : జంతర్ మంతర్ వద్ద ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇపిఎస్ పెన్షనర్స్ అసోసియేషన్స్ పిలుపు మేరకు నిర్వహించిన ధర్నా విజయవంతమైందని స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్తాన్, గోవా, మధ్యప్రదేశ్, బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. కేరళ ముస్లింలీగ్ ఎంపీ బషీర్, ఆర్ఎస్‌పి ఎంపీ ఎంకె ప్రేమ్‌చంద్రన్, సిపిఎం రాజ్యసభ సభ్యుడు ఎలమరం కరీం, తమిళనాడు డిఎంకె ఎంపీ షణ్ముగం, సిపిఎం ఎంపీ ఆర్ నటరాజన్, మహారాష్ట్ర నుండి జేవిచ్ పాల్గొని పెన్షనర్ల ఆందోళనకు సంఘీభావం ప్రకటించారన్నారు. ఆర్‌సి గుప్తా కేసు తీర్పు ప్రకారం పెన్షనర్లకు నెలసరి రూ.9 వేలు పెన్షన్ ఇవ్వాలని, మెడికల్, ఇతర సదుపాయాలను కల్పించాలని కోరారు. ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కార్యదర్శి కె సుధాకర్, తెలంగాణ రాష్ట్ర టిపిఆర్ పిఎ అధ్యక్షుడు క్రిష్ణమూర్తి, ఒరిస్సా నుంచి బ్రహ్మ, కో ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి ధర్మజన్, ఉపాధ్యక్షులు అతుల్ ధిగే, మనోహర్ జాదవ్, డోంగ్రే, ఎన్‌సిఆర్ నుండి ఖేమ్ సింగ్ అబ్రాల్ పాల్గొని మాట్లాడారు.

ధర్నాలో పాల్గొన్న విశాఖ అసోసియేషన్ ప్రతినిధులు

నేడు, రేపు స్టీల్ సిఐటియు మహాసభ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ నేతలు

ప్రజాశక్తి- గాజువాక : స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) 11వ మహాసభ పోస్టర్‌ను గురువారం పెదగంట్యాడ సిఐటియు ఆఫీసులో నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, స్టీల్ ప్లాంట్ రిక్రూట్మెంట్‌ను ప్రారంభించాలని, నిర్వాసితులకు 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని పలు తీర్మానాలు ఈ మహాసభలో చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా అధ్యక్షు, కార్యదర్శి లు ఉరుకుటి వెంకటరావు, పాల అప్పలరెడ్డి, నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ వెంకట్రావు పాల శ్రీనివాసరెడ్డి నక్క అప్పలరాజు బైరెడ్డి రెడ్డి బాబు జి.సత్తిబాబు జి.ప్రకాశ్ రెడ్డి ఎల్లంకి రమణ సిహెచ్ రాముడు మసీన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభిస్తున్న మేయర్ గొలగాని

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు ఆరిలోవ, శ్రీకాంత్‌నగర్‌లో రామ్‌కి స్పోర్ట్స్ ఇన్ బాడ్మింటన్ కోర్టును గురువారం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ్ కిరణ్, సూర్య ప్రకాష్‌లు చాలా మంది మధ్యతరగతి, పేదలు ఉండే ఈ ప్రాంతంలో బాడ్మింటన్ కోర్టును అందుబాటులోకి తీసుకు రావడం, ఈ ప్రాంతం పరిస్థితులకు తగ్గట్టు నామ మాత్రపు రుసుముతోఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆటల వైపు మల్లేంచేందుకు స్థలాన్ని లీజుకు తీసుకొని ఈ కోర్టును ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

గంటకు ఒక్కొక్కరికి కేవలం రూ 50లు మాత్రమే వసూలు చేస్తున్నట్టు నిర్వాహకులు రామకిరణ్, సూర్య ప్రకాష్ తెలిపారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, వైసిపి నాయకులు బోని శ్రీనివాసరావు, స్థానిక నాయకులు కిలాన రామారావు, మొల్లి జగ్గారావు, మేళపు వరహాల రెడ్డి, తంగేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రజనిని కలిసిన పంచకర్ల

మంత్రి రజనిని అభినందిస్తున్న నేతలు

ప్రజాశక్తి- సీతమ్మధార : వైసిపి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు గురువారం గుంటూరు వైసిపి కార్యాలయంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడుదల రజిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖపట్నంలో పార్టీని అభివృద్ధి పథంలో నడిపించగల వ్యక్తిగా నమ్మి బాధ్యతలు అప్పగించిన పంచకర్ల రమేష్ బాబు, అందరి సహకారం, సమన్వయంతో రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయానికి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. మాజీ మంత్రి బాలరాజు. వైసిపి సీనియర్ నేత బొడ్డేటి కాశీ విశ్వనాథం పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాలో

పొరపాట్లు, అనర్హుల పేర్లు తొలగించాలి

డిఆర్ఓకు సిపిఎం నాయకుల వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాలో జరిగిన పొరపాట్లు, అనర్హుల పేర్లు తొలగించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, అల్లు రాజు గురువారం డిఆర్ఓ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాలో నిరక్షరాసుల పేర్లు నమోదయ్యాయని తెలిపారు. జిల్లాలో 44 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా, అన్నింటిలోనూ ఎన్నికల నిబంధనల మేరకు పుట్టిన తేదీ, విద్యార్హతలు స్పష్టం లేవని పేర్కొన్నారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలా జరిగిందన్నారు. వి.మాడుగుల పోలింగ్ బూత్ నెంబర్ 160లో ఓటర్ల జాబితా సీరియల్ నెంబర్ 501, 516, 716, 720, 722 పదో తరగతి విద్యార్హతతో నమోదైన విషయాన్ని ఈ సందర్భంగా ఉదహరించారు. ఎస్.రాయవరం 188 పోలింగ్ బూత్, మాకవరపాలెం 180 పోలింగ్ బూత్, కోటవురట్ల 179 పోలింగ్ బూత్ ఇలా అనేక పోలింగ్ బూత్‌లో పొరపాట్లు జరిగాయని తెలిపారు. అలాగే ఒకే వ్యక్తికి రెండు నుంచి ఐదు ఓట్లు కలిగిన వారు అత్యధికంగా ఉన్నారన్నారు. ఇదిలా ఉండగా అర్హత ఉండి గెజిటెడ్ సంతకంతో ఆఫ్ లైన్ దరఖాస్తు చేసుకున్న వారినీ ఓటర్లుగా నమోదు చేయలేదన్నారు. ఆన్లైన్లో నమోదు అయిన దరఖాస్తులను బిఎల్వోలు సక్రమంగా పరిశీలించని కారణంగా ఇటువంటి పొరపాట్లు జరిగాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి పొరపాట్లు సరిచేయాలని, అలాగే అనర్హుల పేర్లను తొలగించి అర్హుల పేర్లు నమోదు చేయాలని కోరారు.

డిఆర్ఓకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు శంకరరావు, రాజు

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పూరిల్లు

అగ్ని ప్రమాదంలో 4 పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి- రాంబిల్లి

మండలంలోని వాడపాలెం గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 4 పూరిళ్లు పూర్తి దగ్ధమయ్యాయి. గ్యాస్ లీకై ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు మంటలను అదుపుచేశారు. ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకలేదు. రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. రాంబిల్లి తహశీల్దారు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదానికి గురైన ఇళ్లను పరిశీలించారు.

ఓటు హక్కు కోసం హెల్త్ సిబ్బంది ఆందోళన

ప్రజాశక్తి-కశింకోట

ఉమ్మడి విశాఖ జిల్లా, అనకాపల్లి తాలూక ఎపిఎన్‌జిఒ యూనియన్ ఎన్నికలకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు హెల్త్ సిబ్బంది గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపి హెచ్ఓ సిహెచ్.సత్యనారాయణ మాట్లాడుతూ పాత పాలకవర్గం వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులను ఎపిఎన్‌జిఒ యూనియన్ ఓటరుగా నమోదు చేస్తున్నారని తెలిపారు. అందరు ఉద్యోగులకు ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ఎపిఎన్‌జిఒ యూనియన్ అధ్యక్షుడు బింధు శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. అనకాపల్లి తాలూక ఎన్నికల్లో జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

30న ఎస్‌సి, ఎస్‌టి గెజిటెడ్ ఉద్యోగుల సదస్సు

ప్రజాశక్తి- కె కోటపాడు : ఎస్‌సి, ఎస్‌టి గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర సదస్సు ఈనెల 30న తిరుపతిలో జరుగుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, స్థానిక సబ్ రిజిస్ట్రార్ బంగారి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సదస్సులో ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలపై చర్చించడం జరుగుతుందని, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఉద్యోగులందరూ హాజరు కావాలని కోరారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - పరవాడ

మండలంలోని వాడచీపురుపల్లి గ్రామంలో అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే గురువారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని పరవాడ ఎంపిడిఒ హేమసుందరరావు ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వరహాలు, క్యాంప్ డిప్యూటీ మేనేజర్ అరుణ్ కుమార్ వైద్య సేవలు అందించారు. 169 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ పంపిణీ చేశారు. 30 మంది రోగులను కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. గ్రామీణ ప్రాంతాలలో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ బృందానికి ఎంపీడీవో హేమ సుందరరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ ప్రభుత్వ ఆప్తాల్మిక్ ఆఫీసర్ వెంకటరావు, ఎన్టీపీసీ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వై.రమేష్, పంచాయతీ కార్యదర్శి మురళీ పట్నాయక్, సబ్బవరపు గౌతమ్, అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకట రావు, వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున, ట్రస్ట్ సభ్యులు సింగంపల్లి రామారావు, సింగంపల్లి నిఖిల్, పైల మురళి, ఎమ్ గణపతి, శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

నేత్ర పరీక్షలు చేస్తున్న శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది

ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

నేవీ నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

- సిపిఎం మండల కార్యదర్శి దేవుడునాయుడు

ప్రజాశక్తి-రాంబిల్లి

ఎన్ఎఒబి నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడునాయుడు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేవీ మెయిన్ గేట్ ముందు ఎనిమిది గ్రామాల నేవీ నిర్వాసితులు చేపట్టిన ఆందోళన గురువారం నాటికి 39వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎనిమిది గ్రామాల ప్రజలు రోడ్డుపై బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దేవుడునాయుడు మాట్లాడుతూ 39 రోజులుగా వేలాదిమంది నిర్వాసితులు రోడ్డుపై ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి చలనం లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు నిర్వాసితులు గోడు విని వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది నిర్వాసితులు, నేవీ నిర్వాసిత జెఎసి నాయకులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మిని దర్శించుకున్న ఎంవిఆర్ కుటుంబీకులు

ప్రజాశక్తి- కశింకోట

మార్గశిర మాసోత్సవం మూడవ గురువారం సందర్భంగా స్థానిక గవరపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారికి 101 కలశ పంచామృత అభిషేకాలు చేశారు. ఎంవిఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు సతీమణి ముత్యాల సూర్య కుమారి, ఆయన కుమారుడు ముత్యాల సతీష్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వారి చేతుల మీదుగా అమ్మవారికి అభిషేకాలు, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను వారికి కమిటీవారు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనకమాలక్ష్మి అమ్మవారి కమిటీ సభ్యులు, ఎంవిఆర్ యువసేన సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎంవిఆర్ సతీమణికి అమ్మవారి చిత్ర పటాన్ని ఇస్తున్న కమిటీ సభ్యులు

తెగుళ్లతో చచ్చిపోతున్న

చెరుకు తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

'ప్రజాశక్తి' కథనానికి స్పందించిన అధికారులు

తెగుళ్లతో చచ్చిపోతున్న చెరుకు తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని చౌడువాడ గ్రామంలో తెగుళ్ల సోకి చచ్చిపోతున్న చెరకు తోటలను చెరకు పరిశోధన శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించారు. 'చెరకు తోటలకు తెగుళ్లు' శీర్షికన గురువారం ప్రజాశక్తి ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. వ్యవసాయశాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు చౌడువాడలోని చెరకు తోటలను సందర్శించి మొక్క మొదళ్లను పరిశీలించారు. చచ్చిపోతున్న చెరకు తోటలకు ఎర్రకుల్లి తెగులు సోకిందని తేల్చారు. ప్రస్తుతం సాగు చేస్తున్న రకం చెరకు తోటలను ఇకపై నాటొద్దని బాధిత రైతు చిన్ని చిన్నతల్లికి సూచించారు. వ్యవసాయ అధికారులు తెలిపిన చెరకు రకాలు మాత్రమే రైతులు సాగు చేయాలన్నారు. పాతరకం చెరకును ఎవరూ సాగు చేయొద్దని సూచించారు. తెగుళ్లను తట్టుకొనే రకాలను పరిశోధకులు ఎంపిక చేశార, వాటిని నాటుకున్నట్లయితే రైతులకు మేలుజరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి తులసి మణి, అనకాపల్లి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ప్రతాప్, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి లైలాదేవి, వ్యవసాయ సహాయకురాలు రామాంజలి పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా నిర్వాసితులతో సమావేశం

నిర్వాసితులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ చిన్నికృష్ణ

ప్రజాశక్తి- మునగపాక రూరల్

అనకాపల్లి- అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో భాగంగా మండలంలోని నాగులపల్లి, మునగపాక, తిమ్మరాజుపేట నిర్వాసితులతో అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ గురువారం జరిపిన సమావేశం తూతూ మంత్రంగానే సాగింది. మండల కేంద్రం మునగపాకలో పంట భూములకు గజానికి రూ.5,600, వాణిజ్య సముదాయాలకు గజానికి 14,700 ప్యాకేజీ ప్రకటించడం పట్ల నిర్వాసితులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా సమావేశం నిర్వహించడం సరికాదని, అందరికీ తెలియజేసి మరో రోజు సమావేశం నిర్వహించాలని ఆర్డీవోను కోరారు. అయితే ఇదే ఆఖరి సమావేశమని ఆయన నిర్వాసితుల అభ్యర్థనను తిరస్కరించారు. నిర్వాసిత నాగులపల్లి, తిమ్మరాజుపేట గ్రామాలకు వేర్వేరు ప్యాకేజీలు ప్రకటించడం సరికాదని నిర్వాసితులు తెలిపారు. నాగులపల్లి గ్రామంలో గజం స్థలానికి రూ.11,700 ప్రకటించగా, తిమ్మరాజుపేటలో పంట భూములకు, వాణిజ్య సముదాయాలు రెండింటికి గజం రూ.7,250 చొప్పున ధరను ప్రకటించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్యాకేజీని పెంచాలని నిర్వాసితులు కోరగా, చట్టంలో ఇంతే ఉందని ఆర్డీవో అనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత సమావేశాల్లో గజానికి రూ.2,830, రూ.4,600, ఇప్పుడు రూ.7,200కు పెంచారని, చట్టం నిర్వాసితుల డిమాండ్లను బట్టి ఉంటుందా? అని ఆర్డీవోని ప్రశ్నించారు. గజానికి రూ.14వేలు పరిహారం ఇస్తేనే విస్తరణకు భూములు ఇస్తామని, లేకుంటే ఇవ్వలేమని గ్రామస్తులు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, తహశీల్దారు బాబ్జి, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి నాయుడు, ఆయా గ్రామాల నిర్వాసితులు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-మునగపాక రూరల్

ఈ నెల 18, 19 తేదీల్లో పరవాడలో నిర్వహించే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, మండల సిఐటియు కార్యదర్శి ఎస్ బ్రహ్మాజీ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మహాసభ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను సైతం మార్పివేసి దేశ సంపదను ఆదానీ అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాల రూపకల్పన ఈ మహాసభలో జరుగుతాయని తెలిపారు. 18న పరవాడలో జరిగే భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆళ్ల మహేశ్వర రావు, పెంటకోట సత్యనారాయణ, కాండ్రేగుల రాము, తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : సిఐటియు జిల్లా మహాసభ పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలు అమలు, ఉద్యోగ భద్రత ,కనీస వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హక్కుల కోసం ఉద్యోగ, కార్మిక, కర్షక , స్కీం వర్కర్లు, ప్రజలు తరఫున న్యాయం కోసం సిఐటియు రాజీలేని పోరాటాలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, శ్రీదేవి, సూర్యలక్ష్మి, అమ్మాజీ, చుక్క ఎర్రయమ్మ, సన్యాసమ్మ, వి సత్యవతి, పార్వతి, నూకరత్నం, నాగమణి, ఈశ్వరమ్మ, మహాలక్ష్మి, భీమర శెట్టి అచ్చియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పాఠశాల అదనపు భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అయ్యన్నపాలెం పంచాయితీ శివారు బుదిరెడ్ల పాలెం ప్రాథమిక పాఠశాల అదనపు భవనానికి స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో పాఠశాలను కమ్యూనిటీ పాఠశాలలోనే నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి స్థలం లేకపోవడంతో భవన నిర్మాణం జాప్యం జరిగిందన్నారు. మాజీ సర్పంచ్ బుదిరెడ్ల రామకృష్ణ, సుజాతల కుమారుడు బుదిరెడ్ల సాయిరాజు జ్ఞాపకర్థం స్థలం ఇవ్వడానికి ముందుకు రావడంతో పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఎన్‌పిసిఎల్ నిధులు రూ.12 లక్షలతో ఈ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రామ కోవెలకు ఎమ్మెల్యే సొంత నిధులతో టైల్స్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, జెడ్‌పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, వైసీపీ నేతలు కోటాన రాము, సబ్బవరపు నారాయణ మూర్తి, ఎంపీడీఓ రమేష్ నాయుడు, ఎంఈఓఎస్. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో బిసిల బతుకులు బుగ్గిపాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి పాలనలో బీసీల బతుకులు బుగ్గిపాలయ్యాయని టిడిపి అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బీసీలు దూరమవుతున్నారని భయంతోనే జగన్‌రెడ్డి బీసీ గర్జన ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎపిలోని ప్రధాన పోస్టులన్నీ తన రెడ్డి సామాజిక తరగతి వారికి కట్టబెట్టారని ఆరోపించారు. అలాంటిది బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు జయహో బీసీ సభ నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం ఉండాల్సి ఉండగా 24 శాతానికి పరిమితం చేసి 16,800 మందికి అన్యాయం చేశారన్నారు. మంత్రి పదవులు పొందిన బీసీలు సొంతంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కూడా లేకుండా ఆయన ఆడమన్నట్లు ఆడే మంత్రులుగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కళ్ళు తెరిచి బీసీలకు ఇచ్చిన హామీలు అమలు పరచాలని డిమాండ్ చేశారు.

టెన్త్, ఇంటర్ ప్రవేశ పరీక్షలకు తుది గడువు 11

ప్రజాశక్తి-అనకాపల్లి : సార్వత్రిక విద్యాపీఠం 2022- 23 టెన్త్, ఇంటర్మీడియట్ ప్రవేశాలు పొందుటకు తాత్కాలిక రుసుముతో ఈనెల 8 నుంచి 11 వరకు డైరెక్టర్ గడువు ఇవ్వడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఔత్సాహిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్ఎస్‌సిలో చేరగోరు వారు 300 రూపాయలు, ఇంటర్మీడియట్‌లో చేరగోరు వారు 400 రూపాయలు కట్టి ప్రవేశం పొందవచ్చని తెలిపారు.

పెదనందిపల్లిలో 'ఫ్యామిలీ ఫిజిషియన్'

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. వేచలం పిహెచ్‌సి వైద్యాధికారి బి.హారిక 60 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి వారికి వైద్య పరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి ఆరోగ్యపరమైన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యాధికారి ఎస్.కిరణ్ ప్రసాద్, ఎఎన్ఎం ముంతాజ్ బేగం, ఎంఎల్‌హెచ్ పి.కోమలి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ హారిక

జగన్ పాలనలో అన్ని రంగాలు అస్తవ్యస్తం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రం అన్ని రంగాలను అస్తవ్యస్తం చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని టిడిపి చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పెద్ద మదిన, గున్నెంపూడి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఇసుక కొరతతో పనులు లేక ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, అన్ని ధరలను పెంచి ప్రజలను నెత్తిపై భారాన్ని మోపారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ కోరుకొండ రవికుమార్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ముచ్చకర్ల తాతీలు, ముచ్చకర్ల నాయుడు, మాజీ సర్పంచ్ తుమ్మలపూడి రాము, ఎంపిటిసి వియ్యపు మరిడిబాబు, మాజీ ఎంపీటీసీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' సంబంధించిన మెటీరియల్‌ను యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ ఇన్‌ఛార్జులకు గురువారం అందజేశారు. టిడిపి మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు మండలంలోని మెలిపాక గ్రామంలో నాయకులు కోరపాటి వీర రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రి రామ నాగేశ్వరరావు, బొడ్డేడ వెంకటరమణ, కర్రి ఉస్తేల్ నాయుడు, పోతిన నాగ శివ, శరగడం యోగి నాగేశ్వరరావు, ఎల్లపు శ్రావణ్ కుమార్ బొడ్డేడ గంగాధర్, కాయల శ్రీను, ఉమా మహేష్ సూరిశెట్టి శివాజీ, కాండ్రేగుల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ అవుట్ లెట్ల పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు గురువారం 84వ వార్డు కొప్పాక డ్రైనేజీ అవుట్ లెట్ సమస్యను పరిశీలించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి కొప్పాక వాడుక నీరు, వర్షపు నీరు పోయేందుకు అవుట్‌లెట్ లేక జాతీయ రహదారిపైన నిల్వ ఉంటుందని తెలిపారు. దీనివల్ల స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద, పందులు బెడద వల్ల అంటు రోగాలు సైతం తరచూ ప్రబలుతున్నాయని పేర్కొన్నారు. వీటిపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఈఈ చిరంజీవి, డిఈ వేణుగోపాల్, టిడిపి నాయకులు మాదంశెట్టి నీలబాబు, సాలాపు మోహన్, మల్ల అంజి బాబు, విల్లూరి రాముడు, గోపాలరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంఎల్ కళాశాల విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఎంఎంఎల్ కళాశాలలో బిఎస్‌సి సిబిజెడ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న లోవరాజు తండ్రి ఆకస్మికంగా మృతి చెంది, ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడడంతో విషయం తెలుసుకున్న సహ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం, సిబ్బంది సేకరించిన రూ.25,175 మొత్తాన్ని గురువారం అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జయబాబు, సూపరింటెండెంట్ అనురాధ, బయాలజీ శాఖాధిపతి డాక్టర్ ఎం.హరిబాబు చేతుల మీదుగా విద్యార్థి కుటుంబానికి అందజేశారు. విద్యార్థులు అందించిన సహాయానికి కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయాలజీ స్టాఫ్ తాతారావు, డాక్టర్ సౌజన్య, మణి పాల్గొన్నారు.

న్యాయమూర్తి విజయచంద్రకు సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్ర యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన న్యాయమూర్తి విజయచంద్రను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కోర్టు సముదాయ ఆవరణలో సత్కరించారు. ఈ సందర్భంగా పదో అదనపు జిల్లా జడ్జి ఫణి కుమార్ మాట్లాడుతూ సంకల్పం, కఠోర శ్రమతో అనుకున్నది సాధించవచ్చని విజయచంద్ర నిరూపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి అమరరంగేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్లా మహమ్మద్, రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిరుపమ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి దివాకర్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద చేనేత, జౌళి శాఖలో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా టెక్స్‌టైల్ డిజైనర్ మూడు ఖాళీలు, క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు మూడు ఖాళీలో తాత్కాలిక పద్ధతిన నియామకాలు జరుగుతాయని పేర్కొన్నారు. దరఖాస్తులు కమిషనర్ జౌళి శాఖ, నాలుగవ అంతస్తు, హెచ్‌సి కార్పొరేషన్ బిల్డింగ్, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503 చిరునామాకు ప్రకటనకు 21 రోజుల లోపు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కొరకు www.aphandtax.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

భూముల రీ సర్వే పనులను ప్రారంభిస్తున్న తాతీలు తదితరులు

పారదర్శకంగా భూముల రీ సర్వే

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : భూముల రీ సర్వే పనులను పారదర్శకంగా నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలని కొండపాలెం సర్పంచ్ ముచ్చకర్ల భవాని, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ముచ్చకర్ల తాతీలు అన్నారు. గురువారం గ్రామంలో భూ సర్వే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు చూడాలన్నారు. రైతుల అభ్యంతరాలు ఉంటే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెపి అగ్రహారం ఎంపిటిసి సభ్యుడు దేవర అప్పారావు, మాజీ ఎంపిపి ఎంవివి సత్యనారాయణ, వీఆర్వో బంటు బాలాజీ, పంచాయతీ కార్యదర్శి రేణం రాము, ముచ్చకర్ల నాగేశ్వరరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బంజరు భూముల్లో సాగుదారుల వివరాలు నమోదు

ప్రజాశక్తి- కె.కోటపాడు : జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు మండలంలోని మర్రివలస గ్రామంలో బంజరు భూములను పరిశీలించి, వాటిల్లో సాగుదారుల వివరాలు నమోదు చేసుకున్నారు. బంజరు భూముల్లో సాగులో ఉన్న వారికి పట్టాలివ్వాలని కోరుతూ ఇటీవల సిపిఐ నాయకులు బాధిత రైతులతో కలిసి అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో విన్నవించారు. దీనికి స్పందించిన కలెక్టర్ సాగు వివరాలను తెలియజేయాలని ఆదేశించడంతో గురువారం రెవెన్యూ అధికారులు ఈ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేముడు బాబు మాట్లాడుతూ మర్రివలస గ్రామంతో పాటు ఆర్లె, సూదివలస, పాతవలస, దాలివలస, కె.సంతపాలెం, కింతాడ గ్రామాల్లో కూడా సాగుదారుల వివరాలను కలెక్టర్‌కు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేచలపు కాసుబాబు, రెడ్డి అప్పలనాయుడు, పొంతపల్లి రామారావు, ఇల్లాకు రాము, రామునాయుడు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

సచివాలయాల ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి - దేవరాపల్లి : గ్రామ, వార్డు, సచివాలయాల ఎంప్లాయీస్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక మండల కేంద్రంలో గురువారం జరిగింది. అధ్యక్షులుగా పేరి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కొప్పల సూర్యకళ, కార్యదర్శిగా చీనా స్వాతి, కోశాధికారిగా బి.నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలుగా శెట్టి సునీత, సభ్యులుగా జి.సత్యప్రసాద్, బి.శంకరరావు, ఎన్.రవీంద్ర, హరి ప్రసాదరావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం మండల కమిటీ ఎన్నిక పత్రాన్ని ఎంపిడిఒ జివి.రమణకు అందజేశారు. మండల స్థాయి అధికారులకు తెలియజేశారు.

పిహెచ్‌సి ల్యాబ్ టెక్నీషియన్‌గా కనకమహాలక్ష్మి

ప్రజాశక్తి - దేవరాపల్లి : దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్‌గా బి. కనకమహాలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమె పద్మనాభం మండలం రేవిడి పిహెచ్‌సి నుంచి డిప్యూటేషన్‌పై దేవరాపల్లి పిహెచ్‌సికి వచ్చారు. ఇంతకుముందు పనిచేసిన ల్యాబ్ టెక్నీషియన్ ఉనిషా బదిలీపై వెళ్లారు.

అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

ప్రజాశక్తి - కశింకోట : పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కలగా లక్ష్మి మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ప్రణాళిక బద్ధంగా పనులు చేయాలని సూచించారు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కొంకి అప్పారావు, ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు, సూపరింటెండెంట్ ఖాన్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి కలగా లక్ష్మి

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నియోజకవర్గ ఆర్‌ఒ ప్రమీలాగాంధీ

ప్రజాశక్తి-రోలుగుంట:18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికార ప్రమీలాగాంధీ కోరారు. గురువారం మండలంలోని అడ్డసరం గ్రామంలో ఆమె గ్రామసభకు హాజరయ్యారు.మృతి చెందిన ఓటర్లను తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ త్రివేణి, రెవెన్యూ అధికారి నరేంద్ర, మండల ఏఒ ఎం.రామచంద్రనాయుడు పాల్గొన్నారు.

కొత్తకోట:18 ఏళ్ళు నిండిన భావి భారత పౌరులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని రావికమతం తహసీల్దార్ మహేశ్వరరావు సూచించారు. రావికమతం మండలం కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ఓటు హక్కుతో ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు భారత రాజ్యాంగం కల్పించిందని తహసీల్దార్ పేర్కొన్నారు. 18 ఏళ్ళు నిండిన యువతి, యువకులు ఓటు నమోదుకు బిఎల్‌వో, ఆన్‌లైన్‌లో ఫారం 6 దరఖాస్తు పొందవచ్చునని తెలిపారు. తగిన ధ్రువ పత్రాలు సమర్పించి నమోదు చేసుకోవచ్చునని తహసీల్దార్ మహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ బి.సాయికుమార్, గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉపసర్పంచ్ పందల దేవా, ఆర్ఐ చిన్నబాయి, పంచాయితీ కార్యదర్శి కె.కృష్ణ మోహన్, విఆర్‌వో లక్ష్మి, కళాశాల అభివృద్ధి కమిటి చైర్మన్ మంజేటి పరశురామ్, పలువురు అధ్యాపకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నమోదును పరిశీలిస్తున్న ప్రమీలాగాంధీ

మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో జయరాం

జెట్టీ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేట పంచాయతీ శివారు బోయపాడు సముద్ర తీరంలో జెట్టి నిర్మాణానికి గురువారం నర్సీపట్నం ఆర్డీఓ జయరాం స్థల పరిశీలన చేశారు. జెట్టి నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ అధికారులు గుర్తించిన స్థలాన్ని ఆయన నేరుగా పరిశీలించారు. స్థలానికి సంబంధించి వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మ్యాప్‌ను పరిశీలించారు. జెట్టి నిర్మాణానికి గుర్తించిన స్థలానికి సంబంధించిన నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యంశాస్త్రి, డిటి నీరజ, ఆర్ఐ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, సర్పంచ్ తనయుడు పిక్కి కామేశ్వరరావు, మత్స్యకార నాయకులు నూకరాజు, జగన్నాథం, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

కోడి గుడ్లను మోస్తున్న విద్యార్థులు

విద్యార్థులతో కోడిగుడ్ల మోత

ప్రజాశక్తి-మాకవరపాలెం:విద్యార్థులతో కోడిగుడ్లు మోయించిన ఘటన మండలంలోని వజ్రగడ హైస్కూల్‌లో చోటు చేసుకుంది. కోడిగుడ్లు మోయలేక విద్యార్థులు అవస్థలు పడ్డారు. గురువారం వజ్రగడ గ్రామంలో హైస్కూల్ ఆవరణకు కోడిగుడ్ల వాహనం వచ్చింది. వీటిని కూలీలతో మోయించాల్సి ఉంది. అలా కాకుండా హైస్కూల్ విద్యార్థులు కిచెన్ వరకు కోడుగుడ్ల అట్టలు మోసుకెళ్లారు. ఈ దృశ్యాలు ప్రజాశక్తి కెమెరాకు చిక్కాయి. విద్యార్థులు గుడ్లు మోస్తున్న ఫొటోలను తక్షణమే తొలగించాలని హెచ్ఎం రోజా ప్రజాశక్తి రిపోర్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీలు లేని చోట విద్యార్థులు మోస్తే తప్పేంటని బదులిచ్చారు.

శ్మశాన వాటికలో బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలో నీలిగుంట గ్రామం లో శ్మశాన వాటికలో బోరుబావి ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ వరహాలబాబు తెలిపారు. ఇటీవల గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మంజూరు చేసిన నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శ్మశాన వాటికలో నీటి సౌకర్యం లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కునే వాళ్ళమని. బోరు బావి ఏర్పాటుపై స్థానిక వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సాయి, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఏర్పాటు చేస్తున్న బోరు

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

ఎంపిపి రాజు

ప్రజాశక్తి-రావికమతం :గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎంపీపీ పైల రాజు సూచించారు. మండల కేంద్రంలో ఐసిడిఎస్ కార్యాలయంలో గురువారం సర్పంచ్లు, ఎంపిటిసిలు, అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, 2023-2024 ఏడాదికి సంబంధించిన ప్రజా ప్రణాళికలను సిద్ధం చేసి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ సంస్థలు మరింత సమర్థవంతంగా పని చేయడానికి గ్రామస్థాయిలో బలమైన వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రజల అవసరాలైన రక్షిత మంచినీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యవసాయం, పశు పోషణ, నీటి వనరుల సంరక్షణ తదితర అంశాలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ ఎంపీపీ దంట్ల వెంకటరమణ, ఎంపిడిఓ వెంకన్న బాబు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి

పోలియో నివారణపై అవగాహన

విద్యార్థులతో కలిసి టార్చ్‌ను చూపుతున్న నిర్వాహకులు

ప్రజాశక్తి పాయకరావుపేట: పోలియో, కాన్సర్ నివారణ, మహిళా సాధికారత, ప్రకృతి పరిరక్షణ, సర్వ సమానత్వం రోటరీ లక్ష్యాలు అని చెన్నై రోటరీ మహిళా క్లబ్ సభ్యులు శివబాల, సుచిత్ర, శ్రీ కళ, ప్రీత గురువారం పేర్కొన్నారు. పోలియో నివారణకై అవగాహన కల్పిస్తూ చేపట్టిన ఇంపాక్ట్ యాత్రలో భాగంగా వారు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల లో యంగ్ లీడర్స్, సబల సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలియో నివారణలో భాగంగా టార్చ్‌ను రోటరీ అంతర్జాతీయ అధ్యక్షురాలు జెన్నిఫర్ జోన్స్‌కు విశాఖపట్నంలో జరిగే సమావేశంలో అందించను న్నామని తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పోలియో నివారణ కు అవగాహన కల్పిస్తూ తీసుకువచ్చిన టార్చ్‌ను స్థానిక రోటరీ సభ్యులకు, యంగ్ లీడర్స్, సబల సభ్యులకు అందించి పోలియో నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పోలియో నివారణకై సభ్యులు ఇప్పటివరకు సుమారు 5 లక్షలు విరాళంగా అందించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, కళాశాల ప్రిన్సిపల్ కె.వీర్రాజు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ శెట్టి నాగభూషణం, కోరుకొండ గణేష్, యంగ్ లీడర్స్ మరియు సబల అధ్యక్షులు పార్థసారధి, లహరి, తుని రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల:రబీ సీజన్‌కు సంబంధించి గురువారం మాడుగుల వ్యవసాయ శాఖ కార్యాలయంలో పెసర, మినుములు, వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేశారు.ఈ సీజన్ కు సంబంధించి 5 రకాల విత్తనాలు 210 క్వింటాళ్లకు గాను, 80 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, సర్పంచ్ ఎడ్ల కళావతి, రైతు భరోసా కేంద్రం అధ్యక్షులు కుక్కర శ్రీధర్, జువ్వాది వరహాలు, వేచలపు సరస్వతి, మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు, సిబ్బంది సత్యనారాయణ, జగన్నాధరావు, జ్యోతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న నేతలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పార్టీలకు అతీతంగా పథకాలు

- ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్

ప్రజాశక్తి-మాకవరపాలెం:పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ తెలిపారు. గురువారం మాకవరపాలెంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంకా సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే స్థానిక సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు వాసు, ఎంపీటీసీ సర్వం, ఎంపీడీవో అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల అభ్యున్నతికి సిఎం కృషి

ప్రజాశక్తి-రావికమతం:డ్వాక్రా సంఘాల సభ్యుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని సర్పంచ్ దాసరి సూర్యకుమార్ వరాహాలు తెలిపారు. కవగుంట గ్రామ రామాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన గ్రామైక్య సంఘం సమావేశంలో మాట్లాడుతూ,గ్రామైక్య సంఘం పరిధిలో ఉన్న చిన్న సంఘాలన్నీ అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. ప్రతినెల సంఘాల సమావేశాల్లో సభ్యులు లావాదేవీలు, సమస్యలపై చర్చించుకోవాలన్నారు. ఐకెపి ద్వారా అందిస్తున్న ఉన్నతి, శ్రీనిధి, సిఐఎఫ్, ఆసరా తదితర పథకాలన్నీ డ్వాక్రా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివోఏ పి.మహేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్

అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కేడీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సత్యసాయి భజనా మండలి సభ్యులు గర్భిణీలకు, బాలింతలకు, రోగులకు పాలు, రొట్టెలు, బిర్యానిని సుమారు 55 మందికి వైద్యులు గాయత్రి, హరిప్రవీణ్ చేతుల మీదుగా అందజేశారు. ఆసుపత్రి సిబ్బంది, సత్యసాయి బాబా భక్తులు, సాయిభజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న సభ్యులు

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

372వ రోజుకు మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి-నక్కపల్లి : హెటిరో పైప్ లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత మహా ధర్నా గురువారం నాటికి 372వ రోజుకు చేరింది. హెటిరో వ్యర్థ రసాయన జలాలు సముద్రంలోకి వదలడంతో మత్స్య సంపద నశించి పోవడంతో తామంతా ఉపాధి కోల్పోయి రోడ్డును పడ్డామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ కాలుష్యం కారణంగా అనేకమంది రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వెలబుచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీ కొత్తగా వేస్తున్న పైప్ లైన్ కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మత్స్యకార జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిపిల్లి నూకరాజు, చేపల సోమేష్, మైలపల్లి జాను, మైలపల్లి బాపూజీ, మైలపల్లి శివాజీ, కోడా కాశీరావు, పిక్కి రమణ, కొత్వాల కాశి, చొడిపల్లి రాజు, కారే కోదండరావు, కారే సతీష్, బొంది తాతారావు, పిక్కి కిరణ్ పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ సామగ్రిని చోరీ చేస్తే చర్యలు

ప్రజాశక్తి-కొత్తకోట:రహదారి విస్తరణ పనుల్లో భాగం గా మధుములు నిర్మాణానికి వాడే స్టీల్, ప్లాస్టిక్ సామా న్లు దొంగలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ హెచ్చ రించారు. రావికమతం పోలీస్ స్టేషన్‌లో గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యూ డెవలప్ మెంట్ బ్యాంక్ నిధులతో వడ్డాది నుంచి కొత్తకోట మీదుగా యలంకాయలపాలెం వరకూ జరుగుతున్న రహదారి విస్తరణలో భాగంగా మధుముల నిర్మాణం కోసం కాంట్రాక్టర్ విలువైన ఇనుము, ప్లాస్టిక్ వంటి మెటీరియల్ వాడుతున్నారని, వాటిని రాత్రి వేళలో గుర్తు తెలియని దొంగలు అపహరిస్తున్నారని కాంట్రాక్టర్ ఇప్పటికే ఫిర్యాదు చేసారని సిఐ పేర్కొన్నారు. దీని దృష్ట్యా రాత్రి వేళలలో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సమీపంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని సిఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఉమామహేశ్వరరావు, విభూషణరావు, నాగ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కోటవురట్ల: వివిధ సమస్యలపై స్పందన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్దారు జానకమ్మ సూచించారు. గురువారం గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా సమగ్ర భూ సర్వే పట్ల రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పెండింగ్ ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సూచించారు. మ్యూటేషన్ విషయంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సోమశేఖర్, మండల సర్వేయర్ ప్రసాద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ జానకమ్మ

రోడ్డున పడుతున్న ప్రైవేట్ విద్యుత్ కార్మికుల కుటుంబాలు

- ప్రమాదాలలో కడతేరుతున్న జీవితాలు
- మంచానికి పరిమితమవుతున్న యువకులు

ప్రజాశక్తి-మాడుగుల:విద్యుత్ ప్రమాదాలతో జీవితాలు ఛిద్రం అవుతున్నాయి. కొందరి జీవితాలు అర్ధాంతరంగా ముగుస్తున్నాయి. మరొక వైపు ఎంతో భవిష్యత్ కలిగిన యువకులు మంచానికి పరిమితం అవుతున్నారు. మండలంలోని ఇటీవలి కాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇదే వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న ప్రైవేట్ కార్మికుల జీవితాలు బుగ్గి పాలుగా మారుతున్నాయి.అనేక సంవత్సరాల కిందట మాడుగుల కు చెందిన గున్నబత్తుల సూరి అనే యువకుడు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదంలో వెన్నెముక గాయంతో మంచానికి పరిమితం కాగా, ఆ తరువాత నమ్మిళ్ళవాయ, సత్తిబాబు లైన్‌మాన్లు స్తంభం పై నుండి పడి మృతి చెందారు. ఇటీవల మాడుగులకు చెందిన కొండాజి, అవురువాడకు చెందిన సత్తిబాబు, ఎం.కోడూరుకు చెందిన లక్ష్మీరావు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందారు. కేజే పురంకు చెందిన అప్పల నాయుడు, ఎం.కోడూరు కు చెందిన శివాజీ, సత్యవరంకు చెందిన ఎద్దు రమేష్ లు గాయపడ్డారు. ఇందులో రమేష్ పూర్తిగా మంచానికి పరిమితం కావలసి వచ్చింది. ఇటీవల మాడుగుల గ్రామానికి చెందిన సన్ని అనే యువకుడు ప్రమాదంలో గాయ పడగా, ఒక కాలు, ఒక చేయి తొలగించాల్సి వచ్చింది. ఎక్కువ మంది ప్రైవేట్ కార్మికులు కావడంతో వీరికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం, భీమా వంటివి అందడం లేదు. ఒకటి రెండు సందర్భాల్లో విద్యుత్ శాఖ ఉద్యోగులు కొంత సహాయం చేస్తున్నారు. ప్రభుత్వ సహాయం రాకపోగా సామాన్య, పేద కుటుంబాలకు చెందిన ప్రైవేట్ విద్యుత్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. తమకు న్యాయం చేయాలని పలు కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నాయి

చికిత్స పొందుతున్న యువకుడు

మానసిక వికలాంగులకు అందని పింఛన్లు

- సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం
- ఆవేదనలో కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-గొలుగొండ:రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికి పింఛన్‌లు ఒకటో తేదీనే అందించాలనే కృత నిశ్చయంతో ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆశయం సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో నీరు గారింది. గొలుగొండ పంచాయతీలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా మానసిక వికలాంగులకు అందాల్సిన ఈ నెల పింఛన్ అందకుండా పోయాయి. గ్రామానికి చెందిన అయ్యల లవకుశరాజు, అప్పియ్యమ్మ అనే ఇద్దరు మానసిక వికలాంగులకు ప్రభుత్వం ద్వారా ప్రతి నెల రూ.5వేల పింఛన్ అందుతుంది. వారిద్దరి పింఛన్‌లు వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్‌లో మాత్రమే అందజేస్తారు. నవంబర్ 22వ తేదీన గొలుగొండ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసూతి సెలవుపై వెళ్లడంతో నెల చివరిలో వేరొకరికి ఇన్‌చార్జ్ ఇచ్చారు. ప్రతీ నెలా ఇద్దరు మానసిక వికలాంగుల ఇంటికి వెళ్లి పింఛన్ అందజేసే ప్రక్రియ కొనసాగుతుండేది. ఈ నెల ఆ విధంగా ఇవ్వక పోవడంతో ఇద్దరు మానసిక వికలాంగులు పింఛన్‌కు దూరమయ్యారు. ఇదిలా ఉండగా ఏ నెల పింఛన్ ఆ నెల తీసుకుంటేనే లబ్ధిదారులకు అందుతుంది. ఒక వేళ తీసుకోకపోతే ఆ పింఛన్ వచ్చే నెల ఇవ్వరు. సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంతో లబ్ధిదారులు ఇద్దరు ఈ నెల పింఛన్‌కు దూరమయ్యారు. పింఛన్‌తో నెల రోజులు వారికి అవసరమైన సమకూరుస్తున్నామని పింఛన్‌దారుల కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ నెల పింఛన్ పింఛన్ కూడా వచ్చే నెలలో అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపిడిఒ డేవిడ్‌రాజును వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి ఈరోజే వచ్చిందని, వెల్ఫేర్ అసిస్టెంట్ స్థానంలో పింఛన్లు మంజూరు చేయకముందే వేరొకరికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించామని, పింఛన్లు ఎందువలన లబ్ధిదారులకు అందలేదో తెలుసుకుంటానన్నారు.

టీకాలు వేస్తున్న సిబ్బంది

కోళ్లకు టీకాలు

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట పరిధిలో గురువారం వివిధ రైతు భరోసా కేంద్రాల ద్వారా కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కొండపాలెం, రోలుగుంట పశువైద్యుల సమక్షంలో అసిస్టెంట్లు యశోద, గణపతి టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో పెరటికోళ్లను చలిగాలుల నుండి రక్షణగా తాత్కాలిక షెడ్‌లలోను, విద్యుత్ బల్బుల ద్వారా తగిన వేడి అందించాలని పశువైద్యులు తెలిపారు. కోళ్లలో చలిగాలులతో వ్యాధి నిరోధక శక్తి తగ్గి సులభంగా వ్యాధుల బారిన పడతాయన్నారు. రాణికేట్ వ్యాధి ప్రాణాంతకమైం దన్నారు. టీకాలతో వ్యాధి వ్యాప్తిని అరికట్ట వచ్చునని తెలిపారు. శీతాకాల యాజమాన్యంతో పాటు బలవర్ధక ఆహారం, విటమిన్ టానిక్, యాంటి బయాటిక్ పౌడర్, డీ వార్మింగ్ మిశ్రమంలను తగిన విధంగా వాడి వ్యాధి నిరోధకశక్త పెంచవచ్చునన్నారు.

నేడు 'వైఎస్ఆర్ మార్ట్' ప్రారంభం

ప్రజాశక్తి-మాడుగుల: మండల కేంద్రంలో ఈనెల 9న శుక్రవారం వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభించనున్నట్లు ఎంపీపీ వేమవరపు రామధర్మజ (పెదబాబు) తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా మార్ట్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఇదే రోజు మాడుగులలో ప్రభుత్వ వివిధ శాఖల ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు, నిరుద్యోగ యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

నేటి నుంచి గీతంలో.. విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలు

ప్రజాశక్తి -మధురవాడ : తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) సేవా కార్యక్రమాల విభాగం చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో గీతం వేదికగా ఈనెల 9 నుంచి 13 వరకు విభిన్న ప్రతిభావంతుల వీల్ ఛైర్ సౌత్ ఇండియా క్రికెట్ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తానా ఫౌండేషన్ క్రీడా విభాగం కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ తెలిపారు.విభిన్న ప్రతిభావంతుల్లో క్రీడస్ఫూర్తిని నింపేందుకు ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటిసారి ఇలాంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తమ సామాజిక బాధ్యతగా గీతం వర్సిటీ క్రీడాకారులకు వసతి, సౌకర్యాలను, పోటీల నిర్వహణకు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను ఉచితంగా ఇవ్వడంపై తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి, వ్యవస్థాపక ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, ట్రస్టీ రవి సామినేని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ వీల్‌ఛైర్ అండ్ డిజెబిలిటీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శామ్యూల్ బెంజిమన్, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు రుక్మాకరరావు, కార్యదర్శి రామన్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ పోటీల్లో కరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుంచి 120 మందికి పైగా విభిన్నప్రతిభావంత క్రికెటర్లు పాల్గొంటున్నారని, బిసిసిఐకి అనుబంధంగా భారత వీల్‌ఛైర్ క్రికెట్ అసోసియేషన్ ఇతర సంస్థల సహకారంతో తొలిసారిగా ఈ పోటీలు నిర్వహిస్తున్నాయన్నారు పోటీల నిర్వాహణకు తానా, గీతం వర్సిటీల సహకారం మరువలేనిదన్నారు.

ట్రోఫీ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

చందవాడలో రెండు పూరిళ్లు దగ్ధం

బాధితులను ఆదుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చందనాడ గ్రామం లో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దళితులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు కోరారు. చందనాడ ఎస్సీ కాలనీ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కాతేటి యేసు, ఏడిద మన్నియ్య, కాతేటి చిన్న, కిల్లో రామలక్ష్మి లకు చెందిన రెండు పూరిళ్లు కాలి పోయాయి. వంట పాత్రలు, బట్టలు, ఏడిద మన్నియ్యకి చెందిన లక్షా 50 వేల రూపాయలు విలువ చేసే తాటి నార తీసే మిషన్ కూడా కాలి పోయింది. నక్కపల్లి అగ్ని మాపక సిబ్బంది చందనాడ చేరుకుని మంటలను అదుపుచేశారు. బాధితులను అప్పలరాజు పరామర్శించారు. బాధిత దళితులు నిరుపేదలని వీర్ని ప్రభుత్వం నుండి అన్ని విధాల ఆదుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. బాధితులను పరామర్శించిన వారిలో సిపిఎం మండల నాయకులు మైలపల్లి జాన్, నాయకులు పెదపూడి రమణ, ఏడిద మన్నియ్య,పెదపూడి విజయ్,తదితరులు ఉన్నారు.